


19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 15 ఫిబ్రవరి 2026




## కేజీబీవీ పాఠశాల వసతి గృహం..

# పూర్తిగా ప్రక్షాళన



- ప్రత్యేక అధికారిణిని ప్రభుత్వానికి సరెండర్ చేశాం..
- విద్య ఆరోగ్యం సంక్షేమం పట్ల అలసత్వం వహిస్తే వేటు తప్పదు..
- హస్టల్ విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిపెట్టండి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థుల విద్య, అరోగ్యం, సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరి అధికారుల అలసత్వం, నిర్వహణలోపం కారణంగా దురదృష్టకర సంఘటనలు ఎదురవుతున్నాయని ఇటీవల ఎ. కొండూరు కేజీబీవీ పాఠశాల డార్మెటరిలలో ఎలుకల దాడి సంఘటనపై పూర్తి విచారణ జరిపి సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటున్నామని భవిష్యత్లో ఇటు వంటి సమస్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎ. కొండూరు మండలంలోని కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తనిఖీ చేసి విద్యార్థులు, సిబ్బంది నుండి సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి

2







## మహాశివరాత్రి వేడుకలకు

# పెద్దకళ్ళేపల్లి సిద్ధం

వివరాలు 8లో



## శైవ క్షేత్రాల వద్ద

# పటిష్ట బందోబస్తు

### కృష్ణాజిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు యనమలకు దురులో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దేవాలయ ఈవో, ఆలయ కమిటీ సభ్యులు పోలీసు అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించి అక్కడి భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు గురించి పోలీసు అధికారులకు తగు సూచనలు చేసి అన్ని శాఖలను సమన్వయ పరచుకుంటూ ఎలాంటి అసౌకర్యానికి తావు లేకుండా, అసాంఘిక శక్తుల ఆగడాలకు చోటు ఇవ్వకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు మిగతా 2లో...

## సత్వర అనుమతులతో...

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

5లో

- డీఐఈపీసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



## పోలంపల్లి కాలువను పరిశీలించిన పోలంపల్లి చైర్మన్ పొన్నం బాలాజీ

**వత్సవాయి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** పోలంపల్లి మున్నేరు నుంచి వస్తున్న పెద్ద కాలువను పరిశీలించిన పోలంపల్లి చైర్మన్ పొన్నం బాలాజీ ఈ సందర్భంగా మాట్లాడుతూ వంతులు వారిగా దసలవారీగా నీటిని ఎగువ నుంచి దిగువకు పంపిణీ చేయడం జరుగుతుందని దీనికి రైతులందరులు సహకరించగలరని తెలిపారు. అదేవిధంగా కాలువ పై ఉన్న ముళ్ల చెట్లను తొలగించే కార్యక్రమం త్వరలోనే చేపడుతామని తెలిపారు.

## దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం



### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య రాష్ట్రానికి చేసిన సేవలు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, అధికారులతో కలిసి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దామోదరం సంజీవయ్య నిరాడంబరత, నిజాయితీ, కార్య దక్షత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రమాదేవి, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య జీవితం స్ఫూర్తిదాయకం

### జిల్లా రెవిన్యూ అధికారి కే. చంద్రశేఖర రావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ మీటింగ్ హాల్ లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెవిన్యూ అధికారి కే. చంద్రశేఖర రావు సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, దామోదరం సంజీవయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సాధారణ కుటుంబం నుంచి ఎదిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించడం ఆయన పట్టుదల, కృషి, నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, షేక్ షాహిద్ బాబు, చిన నరసింహులు,, సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొని సంజీవయ్యకి ఘన నివాళులు అర్పించారు.

## ఈడేపల్లి జోడిగుడుల దేవస్థానంలో మహాశివరాత్రి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శివపార్వతులను వేద పండితుల మంత్రోచ్చారణలతో పుణ్య దంపతులచే స్వామివారిని పెండ్లి కుమారుని గాను అమ్మవారిని పెండ్లి కుమార్తెగా అలంకరించి ఆలయ ప్రాంగణంలో మేళతాళలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దేవనూరి వీరబాబు సభ్యులు తోట పవన్, దింటకుర్తివరప్రసాద్, చింత శ్రీనివాస్, తిక్కిశెట్టి మోహన్ రావు, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు ఆలయ అర్చకులు వేద పండితులు పుణ్య దంపతులు భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్దరించండి

### ఏ.పి.ఎం.పి.ఏ.రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్





**విజయవాడ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** జర్నలిస్టు సంక్షేమ పథకాలను తక్షణమే పునర్దించ వలసిందిగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్టులు యేమినేని వెంకటరమణ, కలిమి శ్రీ లను స్థానికంగా జరిగిన ఒక కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు ఘనంగా సత్కరించారు. ఎన్.టి.ఆర్.జిల్లా మీడియా ఆక్రిడిషన్ కమిటీ సభ్యులుగా నియమితులైన యేమినేని వెంకటరమణ, కలిమిశ్రీలు సీనియర్ జర్నలిస్ట్లే కాక జర్నలిస్టుల సమస్యలపై, పత్రికల నిర్వహణ పై పూర్తిగా అవగాహన వ్యక్తులని వీర్ల శ్రీరామ్ యాదవ్ పేర్కొన్నారు.వీరు ఇరువురు ఎన్టీఆర్ జిల్లాలో జరుగుతున్న సాంస్కృతిక, సామాజిక, చైతన్య కార్యక్రమాలలో చురుకైన పాత్ర వహిస్తున్నారని అన్నారు. వీరిని మీడియా ఆక్రిడిటిషన్ సభ్యులుగా ఎంపిక చేసిన జర్నలిస్ట్ సంఘాలకు, ప్రభుత్వానికి పాత్రికేయ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోనే ఎన్టీఆర్ జిల్లాలో పారదర్శకంగా, ఎక్కువగా వర్కింగ్ జర్నలిస్ట్లకు అక్రెడిటేషన్ మంజూరులో క్రియాశీలకంగా పని చేసిన అధికారులకు, ఇతర సంఘ సభ్యులకు వారు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమ, సమాజ హితం కోరే యేమినేని, కలిమిశ్రీలు సమాచార అధికారులు, ఇతర కమిటీ సభ్యుల తోడ్పాటుతో మిగిలిన అందరు వర్కింగ్ జర్నలిస్టులకు అక్రెడేషన్ మంజూరు ప్రక్రియ పూర్తి చేయటంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ ఎంపానల్డ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లూరి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ. ఎం.పీ.ఏ. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్కా రాజేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నగర్ అధ్యక్షులు తాళ్లూరి అనిల్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్, నాయకులు రాజా, ప్రశాంత్, సురేష్, ఎన్.ఎస్.ఆర్.తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం లక్ష్యంతో బడ్జెట్

### బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంతో 2026,2027 సంవత్సరం బడ్జెట్ రూపకల్పన చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చేయడం పట్ల ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ అన్నారు. శనివారం మచిలీపట్నంలో ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.అమరావతి నిర్మాణానికి 6 వేల కోట్ల రూపాయలను కేటాయించి రాజధానిని అభివృద్ధి చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. రోడ్లు, పోర్టు, ఎయిర్ పోర్టులకు13,934 కోట్ల రూపాయలు, పరిశ్రమలకు 3,161 కోట్ల రూపాయలు కేటాయించడం ద్వారా అభివృద్ధికి పెద్దపీట వేసినట్లేనన్నారు.పేదలకు వైద్యం అందించే విధంగా ఎన్టీఆర్ వైద్య సేవకు 4,000 కోట్ల రూపాయలను, వైద్య ఆరోగ్య శాఖకు, 19,306 కోట్ల రూపాయలను కేటాయించడం ద్వారా పేదలకు వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం చక్కటి ప్రణాళికలు రూపొందిస్తుంది అన్నారు. ప్రతి పేదవాడికి ఇంటిని అందించాలి అనే లక్ష్యంతో గృహ నిర్మాణ రంగానికి 5,451 కోట్ల రూపాయలను కేటాయించి పేదవాడి సొంత ఇంటి కలను కూటమి ప్రభుత్వం నెరవేర్చేందుకు ఎంతో దోహదపడుతోంది అన్నారు. తల్లికి వందనం కు 9,668 కోట్ల రూపాయలు కేటాయించడం ద్వారా విద్యార్థుల చదువుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది అన్నారు.సాగునీటి ప్రాజెక్టులకు 9,906 కోట్ల రూపాయలను, పోలవరం ప్రాజెక్టుకు, 6,105 కోట్ల రూపాయలను కేటాయించి ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది అన్నారు.రైతులను ఆదుకునే విధంగా అన్నదాత సుఖీభవ కు 6,600 కోట్ల రూపాయలను కేటాయించి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడు తోంది అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కు1,232 కోట్లు, యూత్ అండ్ స్పోర్ట్స్ కు 438 కోట్లు, మనబడి, మన భవిష్యత్తు పథకానికి 1,500 కోట్ల రూపాయలను, స్కాలర్షిప్ లకు, 3,836 కోట్ల రూపాయలను, సమగ్ర శిక్షణకు, 2,946 కోట్ల రూపాయలు, ఉన్నత విద్యకు, 2,566 కోట్ల రూపాయలు, పాఠశాల విద్యకు, 32,308 కోట్ల రూపాయలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి, 2,161 కోట్ల రూపాయలు కేటాయించి యువతకు, విద్యార్థులకు ఈ బడ్జెట్లో ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు అన్నారు.ధరల స్థిరీకరణ నిధి కి 500 కోట్ల రూపాయలను, అన్ని వర్గాల కార్పొరేషన్లకు కూడా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించడం హర్షించదగిన విషయం అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఈ బడ్జెట్ అనుకూలంగా ఉందని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026,2027 బడ్జెట్ చూసి అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఇది.లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మైలవరం, మేజర్ న్యూస్ :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్విహించారు. ఈ కార్యక్రమానికి హానరరీ చైర్మన్ & కో ఫౌండర్ లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి, చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా జయ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు వివిధ దేశాలలో ఉన్నతమైన ఉద్యోగాలను నిర్వహిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు తమకు వీలున్నప్పుడు కళాశాలకు విచ్చేసి తగు సలహాలు ప్రస్తుత విద్యార్థులకు వారి యొక్క అనుభవాలను పంచుకోవాలని తెలిపారు. కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో అవసరమని, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు దేశ, విదేశాల నుండి పాల్గొని వారి విలువైన సలహాలను పంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలియచేసారు. కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం ఫిభ్రవరి రెండవ శనివారంను "పూర్వ విద్యార్థుల దినోత్సవం"గా జరుపుతున్నామని, కళాశాలలో ఐడియా ల్యాబ్కు పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. అప్పారావు ప్రసంగిస్తూ యల్.బి.ఆర్.సి.ఇ విద్యార్థిని, విద్యార్థులు వివిధ రంగాలలో ఎంతో ప్రతిభ కనపరుస్తున్నారని, వివిధ స్థాయిలలో కంపెనీ యజామాన్యాల నుండి, ప్రతినిధుల నుండి ప్రశంసలు అందుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఈ కళాశాలలో చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకున్నందుకు ఆనందంగా ఉన్నదని తెలిపారు. అనంతరం కళాశాలకు విచ్చేసిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు తమ పని చేస్తున్న కంపెనీలోని అనుభవాలను తమ అధ్యాపకుల ముందు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో 2001-2005 బ్యాచ్ విద్యార్థులు రీయూనియన్, మిగతా సంవత్సరాల వివిధ విభాగాలకు చెందిన 200మందికి పైగా పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల లకిరెడ్డి బాలిరెడ్డి ఛారిటబుల్ ట్రస్టీలు లకిరెడ్డి పసంద్ కుమార్ రెడ్డి, లకిరెడ్డి రాజ్ కుమార్, గోగులమూడి సాంబశివా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి, డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, వివిధ విభాగాలకు చెందిన కో ఆర్డినేటర్స్, స్టూడెంట్ కో ఆర్డినేటర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్ గా టి.అనిల్ రాజు వ్యవహరించారు.

# సత్వర అనుమతులతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్







**పారిశ్రామిక సమగ్రాభివృద్ధిలో జిల్లాను ఆదర్శంగా నిలుపుదాం**

**ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త దిశగా వడివడిగా అడుగులేద్దాం**

**తాజాగా 21 క్లెయిమ్‌లకు రూ. 1.66 కోట్ల ప్రోత్సాహకాలకు ఆమోదం**

**డీఐఈపీసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుకు సత్వర అనుమతులు జారీచేస్తూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తితో అడుగులేద్దామని.. పారిశ్రామిక అభివృద్ధిలో జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం గుంటుపల్లిలోని రైజ్ కేంద్రంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. పారిశ్రామిక అనుమతులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు తదితరాలతో పాటు వివిధ పారిశ్రామిక చేయూత పథకాల అమలుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి విశేష కృషిచేస్తోందని.. ఆ వేగాన్ని సమన్వయ శాఖల అధికారులు అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అన్ని కోణాల్లో పెట్టుబడిదారులకు అవసరమైన సహాయసహకారాలను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర సాకారానికి పారిశ్రామిక అభివృద్ధి కీలకమని.. జిల్లాలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులతో ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధిపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. వివిధ అనుమతులకు సంబంధించి సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వస్తున్న దరఖాస్తులను నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వివిధ పారిశ్రామిక అభివృద్ధి విధానాల కింద 21 క్లెయిమ్‌లకు రూ.1.66 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలకు తాజాగా కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అత్యుత్తమ వాతావరణం రాష్ట్రంలోనూ జిల్లాలోనూ ఉందన్నారు. ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల అమల్లో పురోగతిని కమిటీలో చర్చించి.. దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు, యూనిట్ల ప్రారంభానికి కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు. మహిళలను ప్రోత్సహించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా ప్రభుత్వం చేయూతనిస్తోందని, ఆర్థిక సాధికారతకు భరోసా కల్పిస్తుందనే నమ్మకాన్ని కల్పించేందుకు రైజ్ కేంద్రంలో ఈసారి డీఐఈపీసీ సమావేశం నిర్వహించినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, వాసిరెడ్డి మురళీకృష్ణ (ఫ్యాప్సియా), కనకదుర్గ (అలెప్), ఎం.సుదర్శన్ (డీఐఏ), రాజకుమారి (డిక్కీ), ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, పీసీబీ ఈఈ పి.శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.



## విజయ క్రాంతి కళాశాలలో సరస్వతీహోమం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక విజయ క్రాంతి కళాశాలలో శనివారం సరస్వతీ హోమం నిర్వహించారు. ఎస్ వి ఎల్ విద్యాసంస్థల అధినేత దుట్టా ఉమామహేశ్వరరావు, విజయక్రాంతి కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరామప్రసాద్ దంపతులు భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ, హోమం చేశారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. చల్లపల్లి ఎంపీపీ కోట విజయరాధిక, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఉపసర్పంచ్ ముమ్మనేని నానిలతోపాటు చల్లపల్లి, మోపిదేవి, అవనిగడ్డ, ఘంటసాల మండలాల ప్రముఖులు, తదితరులు పెద్దఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించారు.

## పాఠశాలకు కలర్ ప్రింటర్ బహుకరణ



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కూచిపూడి శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ ప్రాచ్యోన్నత పాఠశాలకు మరీదు వెంకట బసవమ్మ, మరీదు వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కోడలు మరీదు అంకమ్మ, మనవరాళ్లు మరీదు శివగౌతమి,శివరజిని, శివకుమారిలు పాఠశాలకు శనివారం 13,750/- విలువైన కలర్ ప్రింటర్‌ను బహుకరించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమి రెడ్డి అనుపల్లవి భువనేశ్వరి, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ శీలం వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ పద్మ విజయ కృతజ్ఞతలు తెలిపారు జ్ఞాపకార్థం కోడలు మరీదు అంకమ్మ, మనవరాళ్లు మరీదుశివ గౌతమి, శివ రజిని, శివకుమారిలు పాఠశాలకు శనివారం 13750 రూపాయల విలువైన కలర్ ప్రింటర్ ను బహుకరించారు.

వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమి రెడ్డి అనుపల్లవి భువనేశ్వరి, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ శీలం వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ పద్మ విజయ కృతజ్ఞతలు తెలిపారు.

## రావెళ్ల ఉదయ్ కుమార్‌కు డాక్టర్స్ ఇన్ సోషల్ సర్వీస్ అవార్డు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన రావెళ్ల కృష్ణసేవా సమితి చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ డాక్టర్స్ ఇన్ సోషల్ సర్వీస్ - 2026 అవార్డు లభించింది. గ్లోబల్ హ్యూమన్ పీస్ అమెరికా వారు చెన్నయై శనివారం ఉదయ్ కుమార్‌కు అవార్డు అందించి గౌరవించారు. చెన్నయ్ భారతీయ విద్యాభవన్లో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ వ్యవస్థాపకులు, చైర్మన్ డా.పి.మాన్యూల్, విశ్రాంత న్యాయమూర్తి.. వైస్ ఛాన్సలర్ డా.కె. వెంకటేశ్వ చేతులమీదుగా ఉదయ్ కుమార్ అవార్డు స్వీకరించారు. పద్మశ్రీ మొగిలయ్య, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యలు ఇదే కార్యక్రమంలో అవార్డులు స్వీకరించారు. గత కొన్నేళ్లుగా చల్లపల్లి పరిసర ప్రాంతాలతోపాటు కృష్ణాజిల్లా, విశాఖపట్నం తదితర జిల్లాల్లో రావెళ్ల కృష్ణసేవాసమితి ద్వారా ఉదయ్ కుమార్ నిరుపేదలకు విద్య, వైద్యంతోపాటు అగ్నిప్రమాద బాధితులు, వివిధ అవసరాల్లో ఉన్న వారికి సహాయం అందిస్తున్నారు. డాక్టర్స్ ఇన్ సోషల్ సర్వీస్ అవార్డుకు ఎంపికైన ఉదయ్ కుమార్‌ని పలువురు అభినందించారు.

# ఈ నెల 23, 24 తేదీలలో 30 గంటలు నిరవధిక దీక్ష



**గన్నవరం, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** ఈ నెల 23, 24 తేదీలలో మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయం వద్ద 30 గంటలు నిరవధిక నిరాహార దీక్ష చేపడుతున్నామని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టివి లక్ష్మణ స్వామి, పంచకర్ల రంగారావు అన్నారు. గన్నవరం మండల కేంద్రంలో కామ్రేడ్ చింతపల్లి పాపారావు భవనంలో 30 గంటలు నిరవధిక దీక్షలు జయప్రదం చేయాలని కోరుతూ గన్నవరం మండల కౌలు రైతు, రైతు సంఘాల కార్యదర్శులు కైలే ఏసుదాసు, సూరగాని సాంబశివరావు, ఉంగుటూరు మండల కౌలు రైతు సంఘం కార్యదర్శి షేక్ మహ్మద్ గాలాబ్ (సలీం) లతో కలిసి శనివారం గోడ పత్రిక ను విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణస్వామి, రంగారావు లు మాట్లాడుతూ జిల్లాలో సొంత భూమి లేకుండా కౌలు వ్యవసాయం చేసే రైతులు అత్యధిక మంది ఉన్నారని, వాస్తవంగా వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టేది, శ్రమ చేసేది వారేనని కానీ పెట్టుబడి సహాయం మాత్రం వారికి అందడం లేదని అన్నారు, పట్టా భూమి ఆధారంగా పెట్టుబడి సహాయం ఇస్తున్నారే తప్ప వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను మాత్రం ప్రభుత్వం గుర్తించడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడంలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సొంత భూమిలేని కౌలు రైతులందరినీ గుర్తించి 20వేల రూపాయలు సహాయం అందిస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ అమలు చేయాలంటే కౌలు రైతుల చట్టంలో మార్పు చేసి భూ యజమాని తో సంబంధం లేకుండా కార్డు ఇవ్వాలి, అదే విధంగా గ్రామ సచివాలయం పరిధిలో గ్రామ రెవెన్యూ అధికారి, రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ సహాయ అధికారి కౌలు రైతుల అధ్యయనం పరిశీలించి, గ్రామసభల ద్వారా కౌలు రైతులను గుర్తించి కౌలు చట్టం ముసాయిదాను ప్రకటించాలి, కానీ నేటికీ అసెంబ్లీలో చర్చ జరగలేదు, చట్టం రూపొందించలేదని గత ప్రభుత్వం చేసిన చట్టాన్నే అమలు చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ హామీ మేరకు వ్యవసాయ శాఖ కమిషనర్ ఈ క్రాప్ లో ప్రతి కౌలు రైతు పేరు నమోదు చేస్తామని, దాని ఆధారంగా భూములేని కౌలు రైతులకు పంట పెట్టుబడి సహాయం, పంట నష్టపరిహారం, భూమి పరిహారం ఇస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం భూమిలేని ఓసి కౌలు రైతులకు పెట్టుబడి సహాయం ఇవ్వలేదని కూటమి ప్రభుత్వం కులాలతో నిమిత్తం లేకుండా భూమిలేని కౌలు సాగు చేసే రైతులందరికీ పెట్టుబడి సహాయం 20 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ నేటికీ అమలు చేయలేదని కౌలు రైతులందరికీ పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇస్తామని చెప్పారని అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచనల ప్రకారం ఎటువంటి హామీ లేకుండా 2 లక్షల వరకు పంట రుణాలు ఇవ్వవచ్చు అని ఉన్నప్పటికీ, కౌలు రైతులకు ఏదో చేసేస్తున్నాము అనే పేరుతో రాష్ట్రంలో నిరంతరం సమావేశాలు, సమీక్షలు తప్ప కౌలు రైతులకు పంట రుణాలు పెంచడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, ఫలితంగా కౌలు రైతులందరూ ప్రైవేటు వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడి కౌలు దోపిడీ, వడ్డీ దోపిడీ, మార్కెట్ దోపిడీలను ఎదుర్కొని చివరకు దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులందరికీ పెట్టుబడి సహాయం 20 వేలు ఇచ్చే విధంగా, పంట రుణాలు పంటల బీమా నష్టపరిహారం అమలు చేయడానికి, కులాలతో నిమిత్తం లేకుండా ఓసి కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ అమలు చేస్తామని కౌలు రైతులను అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో తీర్మానం చేసి అమలు చేయాలని కోరుతూ ఈనెల 23, 24 తేదీలలో 30 గంటలు నిర్వహించే నిరవధిక నిరాహార దీక్షల్లో కౌలు రైతులు పాల్గొనాలని కోరారు.

## అధికారులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అవనిగడ్డ నియోజకవర్గం ఖ్యాతిని ఇనుమడింప చేసిన అధికారులందరికీ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ర్యాంకుల్లో అవనిగడ్డ నియోజకవర్గం ఏ-గ్రేడ్ విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో పదకొండవ ర్యాంక్ సాధించిన నేపథ్యంలో తమందరిపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. బాధ్యత గుర్తెరిగి పనిచేసి భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేద్దామని నియోజకవర్గ అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి అంశంలో పనితీరు ఏ విధంగా ఉందో గమనిస్తున్నారన్న విషయాన్ని ఈ నివేదిక స్పష్టం చేసిందన్నారు. పారదర్శకమైన పాలనకు వారు ఎంతగా పరి తపిస్తున్నారో అర్థం చేసుకుని ప్రతి అంశంలో ముందుండే లా ప్రయత్నిద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నియోజకవర్గ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అధికార యంత్రాంగానికి సమర్థవంతమైన నాయకత్వం అందిస్తున్న జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీకి, శాంతి భద్రతల పరిరక్షణలో పూర్తి సహకారం అందిస్తున్న జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వీ.విద్యాసాగర్ నాయుడుకు, జిల్లా అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి అధికారి పెనుమూడి సాయిబాబు, వివిధ శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు.

## దివ్యాంగుడికి జనసేన శ్రీకాంత్ ఆర్థిక సాయం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు గ్రామానికి చెందిన దివ్యాంగుడు గోపికి జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొళియశెట్టి శ్రీకాంత్ శనివారం ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో గోపి ఎడమ కాలు కోల్పోయాడు. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. విషయం తెలుసుకున్న శ్రీకాంత్ బాధితుడికి ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కృత్రిమ కాలు అమర్చే అడ్రస్, దానికి కూడా ఆర్థిక సాయం చేస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కు బాధితుడు గోపి కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం నిర్వహిస్తున్న గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కోరారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సాంఘి క సం క్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో చల్లపల్లి నారాయణ రావు నగర్లో నిర్వహిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులములో ప్రవేశాల కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. 2026-27 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 19వ తేదీలోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఈ గురుకుల పాఠశాలలు, కళాశాలలో చేరి ఉత్తమ విద్య అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే.విజయలక్ష్మి, టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, అధ్యాపకులు పీ.జ్యోతిర్మయి, ఏ.దివ్య తేజ పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మయూర వాహనంపై గ్రామోత్సవం



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి మహా శివరాత్రి సందర్భంగా శనివారం రాత్రి మయూర వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో దేవస్థానం సూపరింటెండెంట్ అచ్యుత మధుసూధనరావు, దేవస్థాన ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ, అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



### డ్రగ్స్ రహిత సమాజాన్ని నెలకొల్పాలి

### డ్రగ్స్ రహిత ఎ.కొండూరుగా తీర్చిదిద్దాలి

### ఏసిపి వై.ప్రసాదరావు

**ఎ.కొండూరు మేజర్ న్యూస్ :** విద్యార్థులు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మైలవరం ఏసిపి వై ప్రసాద్ రావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న డ్రగ్స్ పై దండయాత్ర సైకిల్ ర్యాలీ శనివారానికి 19వ రోజుకు చేరుకుంది.ఎ.కొండూరు పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీలో తిరువూరు సిఐ కె.గిరిబాబు, ఎ.కొండూరు ఎస్ ఐ గంధం మహా లక్ష్మణుడు, నాలుగు మండలాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఎ.కొండూరు మండలం చీమలపాడు పెట్రోల్ బంకు వద్ద నుండి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ మెయిన్ సెంటర్ నుండి కొత్తూరు సెంటర్ మీదగా పాతూరు వరకు కొనసాగింది. పాతూరు సెంటర్లో ఏ ఏ ఎం టి కే దర్బార్ బాబె బొగ్దాద్ షరీఫ్ పీఠాధిపతి, సజ్జదా నషీన్ పీర్జాద సూఫీ మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా సైకిల్ ర్యాలీకి ఘన స్వాగతం పలికి దీవించారు.ఈ సందర్భంగా సైకిల్ ర్యాలీలో పాల్గొన్న మహిళా పోలీసులకు శాలువలతో ఘనంగా సత్కరించారు. పోలీస్ అధికారులు,సిబ్బందికి, గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. యువత భవిష్యత్తు కాపాడాలనే లక్ష్యంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సమాజం మొత్తాన్ని మత్తురహితంగా మార్చే దిశగా ఈ ఉద్యమం ప్రజా ఆదరణతో శక్తివంతంగా ముందుకు సాగుతోందన్నారు. అంతకుముందు పోలీస్ ఉన్నతాధికారులకు, సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్టీఆర్ జిల్లా మహిళా పోలీసులకు ప్రజా ప్రతినిధులకు, గ్రామస్తులకు,యువతకు గిరిజన ఆడపడుచులు సంప్రదాయ వస్త్రధారణలో రంగుల హారతులతో దీవించి ఘన స్వాగతం పలికారు.సాంస్కృతిక కళాకారుల,డప్పుల మోతకు తాళం వేస్తూ డ్యాన్సులతో ఉర్రూతలూగించారు. మహిళా కళాకారులు కోలాటంతో ఆకట్టుకున్నారు.వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు,యువత, ప్లకార్డులు చేతబూని ఈ ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులు ప్రజలు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా గళమెత్తి ప్రతిజ్ఞ చేశారు.డ్రగ్స్ వద్దు బ్రో, జీవితమే ముద్దు బ్రో, గంజాయి మత్తు జీవితం చిత్తు, సిగరెట్టు రోగానికి మొదటి మెట్టు, గుట్కా నరకానికి దగ్గరి దారి, గంజాయి స్మశానంలో చోటు ఖరారు, మత్తు పదార్థాలు ఈ మూడింటికి మించిందంటూ నినదించారు. అనంతరం కృష్ణారావు పాలెం పంచాయతీ శివారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలుర గురుకులం పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఏసిపి వై.ప్రసాదరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికతో అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. చదువుపై దృష్టి పెట్టి పాఠశాలకు, కళాశాలకు తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు సురక్షితంగా ఉండాలంటే డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ వల్ల మీ మెదడు పనితీరు తగ్గిపోతుందని, చదువు మీద ఆసక్తి పోతుందని, ఆరోగ్యం చెడిపోతుందన్నారు. డ్రగ్స్ వాడటం మాత్రమే కాదు వాటిని అమ్మటం కూడా చట్టపరంగా నేరమన్నారు.చిన్న వయసులోనే కేసులు పెడితే మీ కెరీర్ దెబ్బతిని, ఉద్యోగ అవకాశాలు కోల్పోతారన్నారు. ఎప్పుడైనా ఒత్తిడి భయం సమస్యలు ఉంటే డ్రగ్స్ వైపు చూడకుండా ఉపాధ్యాయులతో మాట్లాడి మనోధైర్యం పొందాలని సూచించారు. డ్రగ్స్‌కు ఒక అడుగు దగ్గర అయితే జీవితానికి పది అడుగుల దూరం అవుతారన్నారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ పై దండయాత్ర కేవలం కార్యక్రమం కాదని, భవిష్యత్తు కోసం జరుగుతున్న యుద్ధం అన్నారు. ఇది యాత్ర కాదని యువత భవిష్యత్తును కాపాడే సంకల్పం అన్నారు.డ్రగ్స్ పై ఎలాంటి సమాచారమైనా 112 కు కానీ,1972 కు కానీ తెలియజేయా లన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం అధికార ప్రతినిధి అలవాల రమేష్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు భరోతు పీక్లా నాయక్, ఎన్టీఆర్ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బి.భీమా నాయక్, పిఏసిఎస్ అధ్యక్షుడు బెజవాడ శంకర్, గ్రామ టిడిపి అధ్యక్షుడు కొండపాటి సుబ్బారావు, కార్యదర్శి జంగా స్టాలిన్, ఎస్సీ సెల్ నాయకులు మేకల రామా రావు, జంగా కిషోర్, పంబా గిరిబాబు, తహశీల్దార్ ఎన్. అరవింద్, ఎంపీ డీవో బొజ్జ గాని శ్రీనివాసరావు, ఎం ఈ ఓ2ఈ ఎల్ సి కేశవరావు, ప్రిన్సిపాల్ సిద్దయ్య, చీమలపాడు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఆర్.హైమేశ్వరరావు, తాజ్ ఖాదర్ బాబు, అధ్యాపక సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## 1టౌన్ పాత శివాలయంలో నగరోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బొండా



**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** విజయవాడ 1టౌన్‌లోని పాత శివాలయంలో విజయవాడ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి, శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, శ్రీ గంగాపార్వతి సమేత వసంత మల్లేశ్వర స్వామివారి నగరోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ విజయవాడ నగరంలో మహా శివరాత్రి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయని తెలిపారు. శివరాత్రి సందర్భంగా నగరంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. శివరాత్రి పర్వదినం ముందు రోజే నగరోత్సవ వాతావరణం నెలకొని, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఇసుక గ్రామం సహా పరిసర ప్రాంతాల పెద్దలు, మహిళలు కలిసి స్వామివారి ఉత్సవాలకు విరాళాలు సమర్పించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారని తెలిపారు. భక్తులందరికీ శుభమంగళాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో తాగునీరు, పార్కింగ్, భద్రత, క్యూలైన్ల వంటి సౌకర్యాలు సమగ్రంగా ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రేపు జరగబోయే మహా శివరాత్రి వేడుకలు విజయవాడలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపనున్నాయని, ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత హై రిస్క్ ప్రెగ్నెన్సీ స్క్రీనింగ్ హెల్త్ చెక్ అప్ వైద్య శిబిరం

### గర్భిణీ స్త్రీల కొరకు ఉచితంగా ప్రత్యేక వైద్య శిబిరం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫిబ్రవరి 16 అనగా సోమవారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత హై రిస్క్ ప్రెగ్నెన్సీ స్క్రీనింగ్ వైద్య శిబిరం గర్భిణీ మహిళల కోసం శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వి.నాగమల్లేశ్వరరావు శనివారం విలేకరులకు తెలిపారు. అనురాగ్ హెల్త్ కేర్, విజయవాడలోని వి ప్రజ్ఞ విభాగంలో శ్రీ వాసన సీతారావమ్మ అంజయ్య మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ ఉచిత స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ ఎండి డాక్టర్ వాసన నాగమల్లేశ్వరరావు తెలిపారు. గర్భిణీలు ఎదుర్కొనే సమస్యలు వారి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు మాతా శిశువు సురక్షితం గా ఉండేలా వారికి కావలసిన వైద్య సదుపాయాలు గురించి ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే నిపుణులైన వైద్య బృందం వారికి పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ ఎండి డాక్టర్ వాసన నాగమల్లేశ్వరరావు పేర్కొన్నారు.

# పంట కాలువల్లో చెరువులుగా మారిన గుర్రపుడెక్క

**- నిధులు లేవని చేతులెత్తేసిన ఐడిసి శాఖ అధికారులు - ప్రెసిడెంట్ బొమ్మసాని పిచ్చయ్య స్పందనతో తొలగిన గుర్రపు డెక్క**



సూర్య ఎఫెక్ట్

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్:** మండలం అంబాపురం గ్రామంలో గుర్రపు డెక్క విపరీతంగా పెరుగుతున్న విషయాన్ని రైతులు గడిచిన వారంలో సూర్య నేటి దిన పత్రికకు చెప్పగా ప్రత్యేక కథనం పేపర్లో రావటంతో గుర్రపు డెక్కను కాలువ రైతులు తొలగించారు. రూరల్ మండలంలో గొల్లపూడి గ్రామం నుండి నున్న వరకు కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను ఐ డి సి అధికారులు పట్టించుకోకపోయినను గ్రామంలోని రైతులు కొంత డబ్బులను వసూలు చేసుకొని కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను శుభ్రంచేపించుకున్నారు. గ్రామంలోని రైతులు అనేకసార్లు ఐ డి సి అధికారులకు, నియోజవర్గ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన కూడా రైతులు బాధలు పట్టించుకోవట్లేదని మండలంలోని రైతులు వారి బాధలను వెళ్లగక్కుతున్నారు. గొల్లపూడి ఎత్తిపోతుల పథకం స్కీమ్ కి ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తున్న బొమ్మసాని





పిచ్చయ్య 80 సంవత్సరాల వయసులో కూడా రైతుల పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమ అంత ఇంత కాదు. ఆరోగ్య పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా ఈ వయసులో కూడా కాల్వ కింద ఉన్న పాడిపంటల రైతులతో మాట్లాడి కొంత డబ్బులను వసూలు చేసి మోటార్లకు, కాల్వ మరమత్తులకు సంబంధించి అన్ని పనులను దగ్గర ఉండి చేయిస్తారు. కొందరు రైతులు డబ్బులు, ఇవ్వకపోయినా స్కీమ్ ప్రెసిడెంట్ బొమ్మసాని పిచ్చయ్య తన సొంత డబ్బులతో పూర్తి చేపించారు. ఈ గుర్రపు డెక్క విషయంలో కూడా సూర్య నేటి దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించినా బొమ్మసాని పిచ్చయ్య గ్రామంల్లో ఉన్న కాలువ రైతులతో మాట్లాడి పాములుకాలువ దగ్గరనుండి నున్న గ్రామం వరకు కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను శుభ్రం చేయించారు. ఈ సహాయక చర్యల్లో అంబాపురం కాలువ రైతు కుందేటి అగస్టిన్, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్యకి ఘన నివాళి



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జ యంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ...... దామోదరం సంజీవయ్య చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయినా, అన్న సహకారంతో విద్యను అభ్యసించి పట్టుదలతో ఉన్నత స్థానాలకు ఎదిగారని, న్యాయవాదిగా ప్రాక్టీసు చేసిన అనంతరం రాజకీయ రంగంలో ప్రవేశించి, కేవలం 38 ఏళ్ల వయస్సులోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారని, భారతదేశంలో అతి పిన్న వయస్సులో ముఖ్యమంత్రి అయిన నేతల్లో ఆయన ఒకరని తెలిపారు.

సమాజ హితం కోసం నిస్వార్థంగా కృషి చేసిన దామోదరం సంజీవయ్య జీవితం నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. సామాజిక సమానత్వం, న్యాయం, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయ కమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్తోపాటు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిటీ ఆర్మ్ డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో ముగిసిన యాన్యువల్ మొబిలైజేషన్





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది, అధికారులు వృత్తినైపుణ్యం మెరుగుపర్చుకునే ప్రక్రియలో భాగంగా నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు విజయవాడ సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో యాన్యువల్ మొబిలైజేషన్ శిక్షణా కార్యక్రమాన్ని ది. 02.02.2026 నుండి ది.14.02.2026 వరకు నిర్వహించారు. ఈ యాన్యువల్ మొబిలైజేషన్ కార్యక్రమంలో సిటీ ఆర్మడ్ రిజర్వులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, అధికారులకు శారీరకంగా, మానసికంగా, వృత్తి నైపుణ్యం మెరుగుపర్చుకుని ఆధునిక కాలానికి తగినవిధంగా పోలీస్ సిబ్బందిని సంసిద్ధులుగా తయారు చేసి మరింత చురుగ్గా వ్యవహరించేందుకు శిక్షణ అందించారు. అదే విధంగా నగర పోలీసు కమిషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు విధి నిర్వహణకు సంబంధించిన పలు అంశాలతో పాటు ప్రతి ఒక్కరికీ టెక్నాలజీ పరంగా సైబర్ సెక్యూరిటీ, ఈ డిప్లాయ్మెంట్, సి.సి.కెమెరాలు, డ్రోన్, సి.సి.టి. ఎన్. ఎస్. అస్త్రం యాప్ మొదలైన వాటిపై కూడా అవసరమైన శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... ఈ రెండు వారాల పాటు తీసుకున్న శిక్షణలో ప్రతి ఒక్కరూ విధి నిర్వహణ సంబంధించిన పలు అంశాలతోపాటు టెక్నాలజీ పరంగా పూర్తి తీసుకున్న శిక్షణను అవసరమైన సమయాలలో వాటిని ఉపయోగించి మన ఎన్.టి.ఆర్.జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేయడం జరిగింది. అనంతరం యాన్యువల్ డి- మొబిలైజేషన్ పెరేడ్ ను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత, ఎస్.వి.డి.ప్రసాద్, ఏ.డి.సి.పి. కుంబా కోటేశ్వర రావు, హెడ్క్వార్టర్ ఏ.సి.పి. ప్రేమ్ కుమార్, సి.ఎస్.డబ్ల్యూ ఏ.సి.పి చిరంజీవి, ఆర్.ఐ.లు శ్రీకాంత్ నాయక్, శ్రీనివాస్, రాజేంద్ర, బాలసుబ్రమణ్యం, ఆర్.ఎస్.ఐ.లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








## ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ డాగ్స్ స్క్వాడ్స్

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాలను గుర్తించడానికి స్నీపర్ డాగ్స్ లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ స్నీపర్ డాగ్స్ వాహన తనిఖీల సమయంలో కార్లు, బైకులు, లగేజీలను పరీక్షిస్తూ డ్రగ్స్ రవాణాను గుర్తించే చర్యలు తీసుకుంటుంది. అక్రమంగా దాచిన డ్రగ్స్‌ను వాసన ద్వారా త్వరగా గుర్తించడం ద్వారా నేరాలను వెలికితీసే విధంగా పనిచేస్తుంది. ఈ స్నీపర్ డాగ్స్ దండయాత్ర జరుగుతున్న సమయంలో అనుమానాస్పద ప్రదేశాలు, షాపులు, గోదాములు, లాడ్జలు, హాస్టళ్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రాంతాల్లో తనిఖీలను నిర్వహిస్తున్న సమయంలో డ్రగ్స్ దాచిన ప్రదేశాలను ఖచ్చితంగా గుర్తించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమంలో ఈ డాగ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ యాత్రలో డాగ్స్ యువతకు, విద్యార్థులకు ఎక్కడ డ్రగ్స్ ఉన్నాయో వాటిని ఏ విధంగా డాగ్స్ గుర్తిస్తాయి అనే తనిఖీలను మాక్ డ్రిల్ ద్వారా చేసి చూపడం జరుగుతుంది. డ్రగ్స్‌కు నో చెప్పండి భవిష్యత్తుకు అవును చెప్పండి!

## దేవస్థాన ఖ్యాతి ఇనుమడించేలా అభివృద్ధి చేయండి

**అవనిగడ్డ :** ప్రతి ఏటా వేలాది భక్తులు దర్శించుకోవటంతో పాటు పలువురు ప్రముఖులకు ఆరాధ్య పుణ్యక్షేత్రంగా భాసిల్లుతున్న శ్రీ అద్దంకి నాంచారమ్మ దేవస్థాన ఖ్యాతి ఇనుమడించేలా అభివృద్ధి చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కోడూరు మండలం విశ్వనాథపల్లి శ్రీ అద్దంకి నాంచారమ్మ జాతర మహోత్సవాల పోస్టర్లను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ తోట వెంకట సూర్య నరసింహారావు, ఆలయ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, యువ నాయకులు మండలి వెంకట్రామ్ లను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఉత్సవాల పోస్టర్లను, కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ జాతర ఉత్సవాలు ఈనెల 18 నుంచి 15 రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు, వి.కొత్తపాలెం, విశ్వనాథపల్లి కుమ్మరిపాలెం గ్రామాలలో చిన్న అమ్మవారు ఇంటింటికి వెళ్లి పూజలు అందుకుంటుందని ఎమ్మెల్యేకు వివరించారు. మార్చి 02,03 తేదీలలో ఆలయ ప్రధాన జాతర జరుగుతుందని వెల్లడించారు. అవనిగడ్డలో రెండు దేవాలయాలను నూతన పాలకవర్గాలు ప్రతిరోజు ఏదో ఒక అభివృద్ధి చేస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల పార్థసారథి, పాలకవర్గ సభ్యులు తోట సోమశేఖరరావు, పులిగడ్డ సముద్రవేణి, ధూళిపూడి రమాదేవి, సనకా రజని, రామాని మల్లికార్జునరావు, టీసీ చైర్మన్ రేపల్లె రవీంద్ర, నాయకులు చెరుకూరి నాగరాజు, ధూళిపూడి వీరాంజనేయులు, చెరుకూరి శ్రీనివాసరావు, రికార్డ్ అసిస్టెంట్ చిట్టిప్రోలు శివప్రసాద్ పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో సంబరంలా చిన్నారుల కన్వొకేషన్






**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** బాలాజీనగర్ రవీంద్ర భారతి పబ్లిక్ స్కూలులో చిన్నారుల కన్వొకేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవీంద్రభారతి విద్యా సంస్థలు ఛైర్మన్ వీరమాచనేని వంశీ కృష్ణ, వీరమాచనేని శాంతి, జోనల్ హెడ్ సరళాదేవి, సోషల్ హెచ్.ఒ.డి సాయి సుందరి, జాబిల్లి హెచ్.ఒ.డి కిరణమయ్ పాల్గొన్నారు. బాలాజీనగర్ పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదం డ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో అత్యంత ఉత్సాహంగా ఓ సంబరంలా జరిగిందన్నారు. చిన్నారుల నృత్యప్రదర్శనలు, నాటి, నేటి సమాజంలోని మార్పుల గురించి చిన్నారులు చెప్పిన కథానిక అందరినీ ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆనందంతో ఆస్వాదించి పాఠశాల నిర్వహణను తల్లిదండ్రులు ప్రశంసిం చారు. ఈ కాన్వొకేషన్ వేడుక విద్యార్థుల జీవితం లో ఒక మధుర జ్ఞాపకంగా నిలుస్తుందన్నారు.

# నారా లోకేష్ స్వగృహంలో కూటమి నేతల ఆత్మీయ విందు




### కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు

**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** శనివారం సాయంత్రం ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో, ఐటీ & విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆతిథ్యంతో కూటమి నేతల ఆత్మీయ విందు కార్యక్రమం శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ విందు కార్యక్రమానికి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి ముఖ్య నాయకులు పాల్గొని స్నేహపూర్వక వాతావరణంలో పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై సార్థక చర్చలు జరిగాయి. కుటుంబ సభ్యుల్లా అందరూ కలిసి భోజనాలు చేస్తూ ఆత్మీయంగా కబుర్లు చెప్పుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పిల్లలతో లోకేష్ బాబు ఆప్యాయత విందు సందర్భంగా లోకేష్ బాబు శాసనసభ్యుల పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటించారు. వారి చదువులు, లక్ష్యాలు గురించి తెలుసుకుని ప్రోత్సాహకరమైన మాటలు చెప్పారు. దగ్గరకు తీసుకుని ఆలింగనం చేయడం ద్వారా తన సాన్నిహిత్యాన్ని చాటిచెప్పారు. ఈ ఆత్మీయ విందు కార్యక్రమం కూటమి నేతల మధ్య ఐక్యతను మరింత బలపరిచి, భవిష్యత్‌లో ప్రజల కోసం మరింత సమన్వయంతో పనిచేయాలనే సంకల్పాన్ని ప్రతిబింబించింది.

### ఆత్మీయ విందుకు ఎంపీ కేశినేని శివనాథ్ కుటుంబ సమేతంగా హాజరు

గుంటూరు, విజయవాడ పార్లమెంటు పరిధిలోని ప్రజాప్రతినిధులతో ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహించిన ఆత్మీయ విందు సమావేశానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), సతీమణి కేశినేని జానకి లక్ష్మీ, కుమారుడు కేశినేని వెంకట్ తో కలిసి హాజరయ్యారు. ఆత్మీయ విందు సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ కుటుంబసభ్యులతో పాల్గొని, మంత్రి లోకేష్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. మంత్రి నారా లోకేష్ ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి జానకి లక్ష్మీ కి మంగళగిరి చేనేత చీర బహుకరించారు. అలాగే యువనాయకుడు కేశినేని వెంకట్ తో ప్రత్యేకంగా మాట్లాడి భవిష్యత్ ప్రణాళికలు అడిగి తెలుసుకుని తన సహకారం ఎప్పుడు వుంటుందని తెలిపారు.

# ప్రత్యేక రైలులో కాశ్మీర్ లోయ, వైష్ణో దేవి యాత్ర

## 33 శాతం రైల్వే రాయితీ, దక్షిణ భారత భోజనంతో..




**విజయవాడ, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ :** కాశ్మీర్ లోయ అందాల వీక్షణతో పాటు వైష్ణో దేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించాలనుకునే భక్తులకు సౌత్ స్టార్ రైల్ తీపి కబురు అందించింది. ఇండియన్ రైల్వేస్ 'భారత్ గౌరవ్' పథకంలో భాగంగా ఏప్రిల్ 11వ తేదీ నుంచి ఈ ప్రత్యేక పర్యాటక రైళ్లు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్‌ఓ నుస్రత్ ఎం మందరూప్కర్ మాట్లాడుతూ ఈ ప్రత్యేక పర్యాటక రైలులో పెనుకొండ, ధర్మవరం, అనంతపురం, గుత్తి, దోనె, కర్నూల్, గద్వాల్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కడానికి వీలు కల్పిస్తున్నామని చెప్పారు. దక్షిణ భారత భోజనం, సెక్యూరిటీ, వసతి సౌకర్యాలతో కూడిన ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వం 33 శాతం రాయితీ కల్పిస్తోందన్నారు. ఈ యాత్రను ఇండియన్ రైల్వేస్ భారత్ గౌరవ్ రైలు సౌత్ స్టార్ రైల్ ను టూరిజం మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిన ఆపరేటర్, దేశంలో అత్యుత్తమ రైలు టూరిజం ఆపరేటర్- టూర్ టైమ్స్ నిర్వహించనున్నారని తెలిపారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలు సాధారణ రైలు వలే ఐఆర్‌సీటీసీ వెబ్సైట్లో బుకింగ్ కోసం అందుబాటులో లేదన్నారు. రిజర్వేషన్లకు టూర్ టైమ్ ను నేరుగా 93550 21516 నంబర్లో సంప్రదించడం ద్వారా లేదా ఆన్లైన్లో బుక్ చేసుకోవడానికి ఝఝ్.శీబలీఱఎవం.ఱఆ సందర్శించడం ద్వారా మాత్రమే చేయవచ్చన్నారు. కాశ్మీర్ హాలిడే స్పెషల్లో ఆగ్రా, మథుర, శ్రీనగర్, సోన్మార్గ్, గుల్మార్గ్, అమృత్‌సర్, ఢిల్లీలను సందర్శించవచ్చన్నారు. పదమూడు రోజుల ఈ యాత్రకు 2ఎస్ఎల్ రూ.42,400, 3ఏసీ రూ.54,000, 2ఏసీ రూ.61,000, 1ఏసీ రూ.68,200 అని తెలిపారు. వైష్ణో దేవి యాత్రలో ఆగ్రా, మథుర, హరిద్వార్, రిషికేష్, కురుక్షేత్ర, వైష్ణోదేవి, అమృత్‌సర్, ఢిల్లీలను సందర్శించవచ్చన్నారు. పదమూడు రోజుల ఈ యాత్రకు 2ఎస్ఎల్ రూ.36,800, 1ఏసీ రూ.65,700, 2ఏసీ రూ.54,300, 3ఏసీ రూ.48,700 కలదన్నారు. ఈ సందర్భంగా సౌత్ స్టార్ రైల్ ప్రొడక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ మాట్లాడుతూ ఇండియన్ రైల్వేస్ - భారత్ గౌరవ్ సౌత్ స్టార్ రైలును టూర్ టైమ్స్ నడుపుతుందన్నారు. ఇప్పటి వరకు ఈ పర్యాటక రైలు 2,97,130 కిలోమీటర్లు ప్రయాణించిందని చెప్పారు. 24,980 మంది ప్రయాణికులను భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు, వివిధ గమ్యస్థానాలను సందర్శింపజేసిందని పేర్కొన్నారు. ఈ రైలులో ఆన్-బోర్డ్, ఆఫ్-బోర్డ్ లో అపరిమిత దక్షిణ భారత భోజనం అందించబడుతుందని తెలిపారు. ఈ ప్యాకేజీలో వసతి, సందర్శన, బస్సు, ట్రావెల్ ఇన్సూరెన్స్, మూడు పుటలా భోజనం పొందవచ్చన్నారు.



## మహాశివరాత్రి వేడుకలకు పెద్దకళ్ళేపల్లి సిద్ధం

**మోపిదేవి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సుప్రసిద్ధ శైవ క్షేత్రాల్లో ఒకటిగా భాసిల్లుతున్న మోపిదేవి మండలం పెద్ద కళ్ళేపల్లి గ్రామంలోని శ్రీ దుర్గా పార్వతి సమేత నాగేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు సిద్ధమైంది. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు ప్రత్యేకమైన ఈ దేవాలయానికి సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చే భక్తుల కోసం దేవస్థానంలో ప్రత్యేక క్యూ లైన్లు, దేవస్థానం బయట విస్తృత ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా దేవస్థానాన్ని విద్యుత్ దీప కాంతులతో ప్రత్యేకంగా అలంకరించారు. దేవస్థానం ఎదుట ఉన్న పరమేశ్వరుని భారీ విగ్రహానికి విద్యుత్ దీపకాంతులతో ప్రత్యేక ఆకర్షణ చేకూర్చారు. దేవాదాయ శాఖ, రెవెన్యూ పోలీసు, పంచాయతీ, వైద్య ఆరోగ్యశాఖల అధికారులు సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండి రెండు రోజులపాటు భారీగా జరిగే ఈ ఉత్సవాలకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు.



శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
దేవదాయ, ధర్మాదాయ శాఖ చల్లపల్లి ఎస్టేట్ దేవాలయములు
శ్రీ దుర్గా నాగేశ్వరస్వామి దేవస్థానం
పెదకళ్ళేపల్లి, మోపిదేవి మండలం, కృష్ణాజిల్లా. ఫోన్: 08671-275230

మహాశివరాత్రి సందర్భంగా దక్షిణకాశీగా వెలుగొందుతున్న పెదకళ్ళేపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి వారిని భక్తులెల్లరుదర్శించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుతూ...
ది.15-02-26 ఆదివారం రా. 7 గం. జగజ్జ్యోతి
ది.15-02-26 ఆదివారం రా. 2 గం. శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవం
ది.16-02-26 సోమవారం రా. 8 గం. రథోత్సవం
ఇట్లు: శ్రీ స్వామివారి సేవలో..
అనువంశిక ధర్మకర్తలు : (చల్లపల్లి రాజా గారి వంశీయులు)
దాసరి శ్రీరామ వరప్రసాదరావు
డిప్యూటి కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి
వైదిక మరియు పరిపాలన సిబ్బంది

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999